# బొమ్మకు గాలం వేసిన పొన్నం ..!?

## -కాంగ్రెస్ తీర్థం కోసమేనా ఈ భేటీ



తెలంగాణ రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి భేటీ అయిన హుస్నాబాద్ బిజెపి నియోజకవర్గఇం చార్జి బొమ్మ శ్రీరాం

**హుస్నాబాద్, ఫిబ్రవరి2, ప్రభాతవార్త**

హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇరు పార్టీలకు ఉద్దండులైన ఇరువురు నేతలు ఒకచోట కలుకుని బేటీ అయిన వార్త ప్రకంపనాలు సృష్టిస్తోంది.ప్రాధాన్యతను సంచరించుకున్న ఈ బేటీలో ఒకవైపు బిజెపి హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అయిన బొమ్మ శ్రీరాంచక్రవర్తి ఇతను గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి రాష్ట్రస్థాయి పదవులు పొందినవారు కావడం విశేషమైనప్పటికీ శాసనసభ ఎన్నికల సమయంలో టికెట్ దక్కదనే ఆలోచించి బిజెపి గూటికి చేరిన శ్రీరాంచక్రవర్తి ఇపుడు హుజురాబాద్ శాసనసభ అభ్యర్థిగా పోలీచేసి ఓటమి చెందిన ఒడితెల ప్రణవ్‌కుమార్‌తో కలిసి రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి బేటీ కావడం నియోజకవర్గంలో తీవ్ర దుమారాన్ని రేపుతోంది.ఈ విషయంలో రానున్న రోజుల్లో బొమ్మ శ్రీరాంచక్రవర్తి కాంగ్రెస్ కండువా కప్పుకుని ఆ గూటికి వెళతారని గుసగుసలు ససాగుతన్నప్పటికీ ఇంకా అతని మనసులో మాట మాత్రం బహిర్గతం ఇంతవరకు కాలేదు.వేచిచూసే ధోరణిలో కొంతకాలం గడిపి మళ్ళీ కాంగ్రెస్ గూటికి చేరతాడనేది దాదాపుగా అవగతమవుతోందని వాదనలు విన్పిస్తున్నాయి. ఇందుకు బలాన్నిచ్చేలా హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థితో కలిసి బేటీ కావడం ఇంకా ఈ వాదనలకు బలాన్నిస్తున్నాయి.పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ తన పత్తాను చాటాలనుకుంటున్న పరిస్థితిలో నియోజకవర్గంలో కొంత పట్టున్న నేతగా నేరున్న బొమ్మ శ్రీరాంచక్రవర్తిని మరలా కాంగ్రెస్ పార్టీలోకి తీసుకురావాలని పార్టీ యోచిస్తు పొన్నంతో బేటీకి అవకాశం కల్పించినట్లు వినికిడి.కొద్ది రోజుల్లో ఈ సస్పెన్స్‌కు తెరదించి కాంగ్రెస్ తీర్థం శ్రీరాంచక్రవర్తి పుచ్చుకుంటాడని పలువురు నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి నిబద్దతతో పనిచేసి బొమ్మ వెంకన్న శ్రీరాంచక్రవర్తితో తన తండ్రి శాసనసభకు ప్రాతినిధ్యం వహించిన సంగతని కూడా గుర్తు చేసినట్లు సమాచారం.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## ఓటరు జాబితా రూపకరణకు సహకరించాలి

### -జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి మున్సిపాలిటి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఓటరు జాబితా స్పష్టంగా రూపొందించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి కాంతి సూచించారు. కలెక్టర్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చేపట్టిన వివరాలను పార్టీల ప్రతినిధులకు తెలిపారు. తుది ఓటరు జాబితాను ఫిబ్రవరి 8న ప్రకటించనున్నట్లు, అందుకు అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపులు సరి చేసి పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందిస్తున్నామన్నారు. డూప్లికేట్, మృతి చెందిన వారి పేర్లను తొలగించామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు వివరాలను పరిశీలించి అవసరమై ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించార. కార్యక్రమంలో డిఆర్‌ఓ నగేష్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితలకు న్యాయం జరిపించాలి

### -జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి మున్సిపాలిటి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అధికారులకు సూచించారు. శుక్రవారం కటెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతనజిల్లా స్థాయి విజిలెనన్స అండ్ మానిటరింగ్ కమిటీ సమావేవం నిర్వహించారు. జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి పాల్గొన్న సమావేశంలో కలెక్టర్ డివిజన్‌ల వారిగా అట్రాసిటీ కేసుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ కేసుల దర్యాప్తును వేగవంతంగా పూరినత చేసి నిర్ణీత గడవులోపు చార్జీ షీట్ ధాఖలు చేయాలన్నారు. పోలీసు, రెవిన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనులు చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. బాధితులకు ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ ఏసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని, ఎస్సీ, ఎస్టీ జనాభా అధికంగా ఉన్న చోట ప్రభుత్వ సంక్షేమ పథకాలు అక్కడ పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా చూడాలన్నారు. జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి మాట్లాడుతూ అట్రాసిటీ కేసులు నమోదయినప్పుడు బాధితులకు పోలీసు శాఖ తరపున ఆధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. పెండింగ్ కేసుల పై ఎప్పటికి అప్పుడు రివ్యూ చేస్తున్నామన్నారు. నిబంధనలు, చట్టల ఉల్లంఘనలు, నేరాలు జరిగితే పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సభ్యులకు సూచించారు. ప్రతి నెల డివిజ్ స్థాయిలో నిర్వహించే క్రైమ్ మీటింగ్‌లలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులను ఆహ్వానిస్తున్నామన్నారు. అంతకు ముందు కమిటి సభ్యులు పలు సమస్యలను జిల్లా కలెక్టర్, ఎస్‌పిల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ది శ్శాఖ డిడి అఖిలేష్‌రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, డిఎస్‌పిలు, ఆయా శాఖల అధికారులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు రాథోడ్ నరసింహులు, కే ఇమ్మయ్య, పి దుర్గా ప్రసాద్, ఎం చంద్రశేఖర్, బి రామకృష్ణ, ఎస్జీలో జి వెంకటేశం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పిలు

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

### -ఎంపివో రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కూల్చివేతలు
### -అనుమతులు లేని ఇండ్ల నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు

**అమీన్‌పూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

గ్రేటర్ హైదరాబాద్ పరిధి దాటిన తర్వాత నగర శివారు ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం శరవేగంగా సాగుతుంది. దనార్జనే ధ్యేయంగా నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ వెంచర్లకు తెరలేపారు. కొందరు రియల్లర్లు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పడినటువంటి వెంచర్లపై అవగాహన లేని కొనుగోలు దారులు అక్రమార్కుల చేతుల్లో మోసపోతున్నారు. అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడ గ్రామ పరిధిలో అక్రమ వెంచర్లపై ఎంపివో పటేల్ గూడ ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్ పంచాయతీ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన వెంచర్లలో అనుమతులు లేకుండా నిర్మించిన ఇండ్ల నిర్మాణాలపై అధికారులు ఉక్కుపాదం మోపారు. పటేల్‌గూడ గ్రామంలోని 46,159,219 సర్వే నెంబర్లు గల భూములలో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను జెసిబి సహాయంతో ఐదు ఇండ్లను కూల్చివేశారు. ఈ సందర్బంగా పంచాయతీ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి డిఎల్‌పివో సతీష్ రెడ్డి ఆదేశాల మేరకు 46,159,219 సర్వే నెంబర్లలో అడ్డగోలుగా వెలిసిన అక్రమ వెచర్లపై చర్యల్లో భాగంగా అక్రమ కట్టడాలను గుర్తించి కూల్చివేయడం జరిగిందని తెలిపారు. సదరు యజమానులకు అక్రమ కట్టడాలపై నోటీసులు ఇవ్వడం జరిగిందని నోటీసులకు గత ఐదు రోజులుగా వెంచర్ యజమానుల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఐదు ఇళ్లను కూల్చివేసామని ఆయన తెలిపారు. కూల్చివేతలో భాగంగా తమపై స్థానికులు రాళ్లతో దాడి చేయడానికి ప్రయత్నించారని దీంతో తాము పోలీసుల సహాయం తీసుకున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో అక్రమ వెంచర్లపై అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.



అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న అధికారులు

# విద్యార్థులు ప్రణాళికాబద్దంగా చదివి అత్యున్నత స్థాయికి చేరుకోవాలి

### -ఏ చిన్న ఉద్యోగానికైనా గట్టి పునాది పదో తరగతే
### -జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

విద్యార్థులు ప్రణాళికాబద్దంగా చదివి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రేరణ-శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ సందర్భంగా అమె పాల్గొని మాట్లాడారు. పదో తరగతిలో ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 10 జీపీఎ సాధించాలన్నారు. కష్టంతో కాకుండా ఇష్టపడి చదువాలన్నారు. ఏ చిన్న ఉద్యోగానికైనా గట్టి పునాది పదో తరగతి మాత్రమేనని తెలిపారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్‌ను క్షుణంగా అర్థం చేసుకొని చదవాలన్నారు. గణితం, అంగ్లం లాంటి సబ్జెక్టులపై గట్టి పట్టు సాధించాలన్నారు. గణితంపై పిల్లలకు మంచి మంచి ఉదాహరణలతో ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ అధికారి కవిత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ప్రసాద్, సిద్దిపేట, గజ్వేల్ సహాయ సాంఘీక సంక్షేమశాఖ అధికారులు రాజు, సత్యనారాయణ, మానసిక శాస్త్రం నిపుణులు మామిడాల శ్రీనివాస్ పాల్గొన్నారు.





ప్రేరణ-శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

# రైతులు మొగి పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### -మండల వ్యవసాయాధికారి వసంతరావు



చాట్లపల్లిలో వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ వసంతరావు

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**

ప్రస్తుతం యాసంగి వరి సాగులో మొగి పురుగు ఉదృతి ఎక్కువగా ఉందని, దాని నివారణకు రైతులు ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి వసంతరావు అన్నారు. వరి సాగులో మొగి పురుగు ఉదృతి తెలుసుకునేందుకు రైతులు ముందుగా ఎకరానికి మూడు నుంచి ఐదు లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీనివల్ల పురుగు ఉదృతి తెలుసుకొని సస్యరక్షణ చర్యలు చేపట్టి పురుగు ఉదృతిని నివారించవచ్చన్నారు. అదేవిధంగా కాండం తొలుచు పురుగు నారుమడి దశలోనే నివారించేందుకు రైతులు 3జి గుళికలు చల్లుకోవాలని, అదేవిధంగా నాటు వేసే సమయంలో వరి కొనలు త్రుంచి నాటాలన్నారు. ప్రతి రైతు వరి సాగు చేసేటప్పుడు 2.5 మీటర్లు లేదా 3 మీటర్ల మధ్యలో తూర్పు, పడమర దిశగా కాలి బాటలను వదులుకోవాలన్నారు. ఈ బాటల వల్ల మొక్కలకు ఎక్కు మొత్తంలో ఆక్సిజన్ అందడంతో పాటు ఎరువులు చల్లుకోవడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఎలుకల ఉదృతి తక్కువగా ఉంటుందన్నారు. ప్రస్తుతం మొగి పురుగు నివారణకు నాటు వేసిన 15 రోజుల్లో ఎకరానికి కార్బోఫ్యురాన్ 3జి గుళికలు 10 కిలోలు లేదా కాటాఫ్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రా నిలిప్రోల్ 4జి గుళికలు 4 కిలోలు 20 నుంచి 25 కిలోల ఇసుకలో కలిపి వరి పంటలో చల్లుకోవాలని సూచించారు.

**యూరియాతో కలిపి గుళ్ళికలు చల్లుకోరాదు**

ప్రస్తుతం రైతులు మొగి పురుగు నివారణకు సిఫార్సు చేయబడిన 10జి గుళికలు కానీ ఇతర సేంద్రీయ గుళికలు యూరియాతో కలిపి చల్లుతున్నారని, అలా చల్లితే పంటకు ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. అదేవిధంగా వరి చిరు పొట్ట దశలో రెక్కల పురుగు ఉదృతి గమనించినట్లయితే కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 50 శాతం ఎస్‌పి 2 గ్రాములు లీటరు నీటికి కలిపి ఎకరానికి 400 గ్రాములు పిచికారి చేసుకోవాలని అన్నారు. యాసంగి పంటలో మొగి పురుగు ఉదృతి ఎక్కువగా ఉన్నందున రైతులు సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కృష్ణమూర్తి, రైతు అన్నెబోయిన లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల్లో సీల్డ్ టెండర్ల నిర్వహణ



ఏడుపాయల్లో సీల్డ్ టెండర్‌ను నిర్వహిస్తున్న అధికారులు

**పాపన్నపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో మహాశివరాత్రి జాతరను పురష్కరించుకుని సీల్డ్ టెండర్లను శుక్రవారం నిర్వహించారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, ఆలయ చైర్మన్ బాలగౌడ్‌ల పర్యవేక్షణలో టెండర్లు నిర్వహించారు. టెండర్లలో తాత్కాలిక తడకల పందిళ్ల ఏర్పాటుకు 3 లక్షలకు మెదక్ పట్టణానికి చెందిన సంగయ్య, టెంట్లు వంట సామాగ్రి సరఫరా చేయుటకు 3.33 లక్షలకు మెదక్‌కు చెందిన అంబికా టెంట్ హౌజ్ శ్రీనివాస్, జాతరలో విద్యుత్ దీపాల అలంకరణకు 2.30 లక్షలకు హైద్రాబాద్‌కు చెందిన వీరభద్ర ఎలక్ట్రిషన్ నిర్వాహకులు దక్కించుకున్నారు. చెప్పుల స్టాండ్ కొరకు బహిరంగ వేయగా మెదక్ పట్టణానికి చెందిన అరవింద్ లక్ష రూపాయలకు దర్కించుకున్నాడు. కార్యక్రమంలో ఆలయ ఇఓ మోహన్‌రెడ్డి, పాలక వర్గ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమష్టిగా కృషి చేద్దాం..మత్తుపదార్థాలను తరమేద్దాం

### -అధికారులతో జిల్లా కలెక్టర్



అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి మున్సిపాలటి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

మత్తు పదార్థాలు, మాధకద్రవ్యాల నిరోధానికి అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాదరద్రవ్యాల నిరోధక కమిటి సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా, నిరోదానికి తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పోలీసు, ఎక్సయిజ్, రవాణా శాఖల అధికారులు సమిష్టిగా సమన్వయంతో పనిచేస్తూ అక్రార్కులపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. కళశాలలు, పాఠశాలల్లో మాదక ద్రవ్యాల నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. గంజాయి సాగు, రవాణా, వినియోగం పై పక్కాగా నిఘా ఉండేలా చూడాలని సూచించారు. గంజాయి సాగుదారులపై కేసులు నమోదు చేయడమే కాకుండా వారి ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రిదేవి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అనిల్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి, ఎమ్మెన్నార్ వైద్య కళాశాల ప్రతినిధులు, డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్, రెవిన్యూ డివిజన్ అధికారులు, డిఎస్‌పిలు, ఆటో డ్రైవర్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్దం కావాలి : డిఐఈవో సూర్య ప్రకాష్

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి సూర్య ప్రకాష్ శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్దం కావాలన్నారు. కష్టపడి ఇష్టంతో చదివి రాష్ట్ర స్థాయిలో మంచి ఫలితాలను సాధించాలన్నారు. విద్యార్థులకు, అధ్యాపకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈనెల 16న జరిగే ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షకు తప్పని సరిగా హాజరు కావాలని లేనిచో అనుత్తీర్ణత చెందుతారని తెలిపారు.అయన వెంట కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డిఐఈవో

# విద్యార్థిని చితకబాదిన గురుకుల ఉపాధ్యాయుడు

**హత్నూర ఫిబ్రవరి 2: ప్రభాతవార్త:**

హత్నూరలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలోని విద్యార్థిని, ఉపాధ్యాయుడు చితకబాదిన సంఘటన శుక్రవారం కళాశాలలో చోటు చేసుకుంది. కళాశాలలో మొదిటి సంవత్సరం జదువుతున్న విద్యార్థి నరేష్ కళాశాలలోని బోర్డుపై పరీక్షల టైమ్‌టేబుల్ రాశాడని,దీనిని ప్రశ్నించిన ఉపాధ్యా యుడు హరీ విధ్యార్థిని కర్రతో చితకబాదాడాని తోటి విద్యార్థులు తెలి పారు. ఉపాధ్యాయుడు బాదడంతో నరేష్‌కు కాలుపై గాయాలై రక్తం కారిందని వారు తెలిపారు.ఈవిషయమై ఉపాధ్యాయుడు హరిని వివరణ కోరగా పోరపాటున విధ్యార్థిని కొట్టానని అన్నారు. బోర్డుపై పిచ్చి రాతలు రాసాడని ప్రశ్నించానని అన్నారు.కొట్టడం పొర పాటేనని అన్నారు.ప్రిన్సిపల్ సుధాకర్ మాట్లాడుతూ గాయాలైన విద్యార్థికి చికిత్స చేయించామని అన్నారు.



విద్యార్థికి అయిన గాయాలు

# కౌంటింగ్ సెంటర్,స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



కౌంటింగ్ సెంటర్,స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా తదితరులు

**నర్సాపూర్,ఫిబ్రవరి 2.ప్రభాతవార్త:**

త్వరలో జరుగబోయె పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ లను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచనలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ సెంటర్ నుస్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించడం జరిగిందన్నారు.పార్లమెంట్ ఎన్నికల కోసం నర్సాపూర్ నియోజకవర్గంలో గల బివిఆర్ఐటి కళాశాలలో 5 సెగ్మెంట్‌లకు కౌంటింగ్ సెంటర్ ఒక పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సెంటర్ ను ట్రైబల్ వేల్ఫేర్ , జూనియర్ కళాశాలలో 2 సెగ్మెంట్‌లకు కౌంటింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.కౌంటింగ్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్‌లలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు, తహాశీల్దార్ కమలాద్రి,బివిఆర్ఐటి కళాశాల మేనేజర్ బాపిరాజు,ట్రైబల్ వేల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ బిక్షపతి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ దాడి

### -100లీటర్ల బెల్లం పానకం స్వాధీనం

**అక్కన్నపేట,ఫిబ్రవరి2,ప్రభాతవార్త**

అక్కన్నపేట మండలంలో నాటు సారా తయారీ స్థావరాలపై శుక్రవారం హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ సిహెచ్ పవన్,అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్‌లు సంయుక్తంగా దాడులు నిర్వహించారు.ఈ సందర్బంగా గుడుంబా తయారీకి సిద్దంగా ఉన్న 100లీటర్ల బెల్లం స్వాదీనం చేసుకుని ధ్వంసం చేయడంతో పాటు నిర్వాహకునిపై కేసు నమోదు చేశారు.నాటు సారా తయారు,రవాణా చేయడం నేరమని ఇలాంటి నేరాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షిం చేది లేదన్నారు.గడిచిన రెండు నెలల్లోనే ఇలాంటి వారిపై 13 కేసులు నమోదయ్యాయని,5గురిని అరెస్టు చేసి 800ల లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేశామన్నారు.

**గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ వివేక్**

మండల పరిధిలో ప్రభుత్వం నిషేదించిన గుడుంబా ఎవరు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తాండ్ర వివేక్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన కూతాటి పోచయ్య గుడుండా విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ వివేక్ సిబ్బందితో కలసి పోచయ్య ఇంట్లో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్బంగా సుమారు 5లీటర్ల గుడుంబా స్వాదీనం చేసుకుని నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు.అంతే కాకుండా అనుమానస్పద వ్యక్తుల ఇండ్లకు వెళ్లి గుడుంబా విక్రయించరాదని ఒక వేళ విక్రయిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు.



స్వాధీనం చేసుకున్న గుడుంబాతో పోలీసులు



.బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న పోలీసులు

# జిన్నారం ఎంపీపీపై అవిశ్వాసం



అవిశ్వాస తీర్మానం కాపిని అందిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** జిన్నారం ఎంపీపీ రవిందర్ గౌడ్‌పై మండల ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానాన్ని అందజేశారు. ఎంపీటీసీ సభ్యులు వెంకటేష్‌గౌడ్, ఆకుల బార్గవ్,గంగు రమేష్, భత్తుల సంతోష, ఎలిమేల స్వాతి, జిన్నారం మండల ఎంపీపీ రవీందర్‌గౌడ్‌పై జిల్లా రెవెన్యూ కార్యాలంలో ఆర్డీవో రవీందర్‌రెడ్డికి అవిశ్వాస తిర్మానం కాపిని అందచేశారు.

## అక్రమ ఇసుక రవాణాను నిలిపివేయాలి


తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**
అక్రమ ఇసుక రవాణాను నిలిపివేయాలని మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామస్తులు శుక్రవారం తహశీల్దార్ ఎర్రోళ్ల శ్యామ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ శివారులో గల మెయతుమ్మెద వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు సంబంధం లేకుండా ఇష్టారాజ్యంగ వ్యవహరిస్తూ గ్రామంలోని కొంత ఒది ఇసుక రవాణాదారులు అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను రవాణా చేస్తూ అందినకాడికి దండుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని తెలిపారు. ఇసుక రవాణాకు అనుమతులివ్వగా ఇష్టానుసారంగా ఇసుకను తరలించి అధిక ధరలకు అమ్ముకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్మాణాలకు ఇసుకను తరలించే సమయంలో ఇసుక రవాణాను పర్యవేక్షించాలని తెలిపారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన

**చేర్యాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా చేర్యాల గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఎస్సై దామోదర్ అవగాహన సదస్సును నిర్వహించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాహనదారుల, ప్రజలలో మార్పు వచ్చినప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని, రోజు రోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకుని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని, మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపొద్దన్నారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఇతర పెద్ద వాహనాలు నడిపినపుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ అశోక్, అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నేడు జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు


కర పత్రం విడుదల చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల 3న జన విజ్ఞాన వేదిక అధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని జెవివి జిల్లా అధ్యక్షులు మెలుగు బాలరాజు, ప్రధాన కార్యదర్శి తుమ్మ సత్యంలు తెలిపారు. శుక్రవారం వారు కరప్రతం విడుదల చేసి మాట్లాడారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందినటువంటి పాఠశాలల విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో రావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు పదివేల మంది విద్యార్థులు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ రాసారని తెలిపారు. జిల్లా స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల వారిగా రాష్ట్ర స్థాయికి ఎన్నిక కాబడతారని వివరించారు. ఈనెల 9,10,11న రాష్ట్ర స్థాయికి చెకుముకి సైన్స్ సంబరాలు జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెవివి జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి.సాదత్ అలీ, రాజమౌళి, సురేందర్‌రెడ్డి, రాజేందర్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేకాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**-ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి**


ప్రత్యేకాధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి బాలేషంగౌడ్

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**
గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుండడంతో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బాలేషంగౌడ్ అధ్యక్షతన గ్రామపంచాయతీలలో ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు చేపట్టిన అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో స్థానిక సమస్యలు సర్పంచ్‌లు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రత్యేకాధికారులుగా వివిధ గ్రామపంచాయతీలకు సంబంధించిన అధికారులు ప్రజలతో సత్సంబంధాలు ఏర్పర్చుకొని నాయకుల, అధికారుల సమన్వయంతో గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ ఎంపిడిఓ ఎస్.పట్టాభిరామారావు, ఎంపిఓ శ్రీనివాసవర్మ, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ రఘువీరారెడ్డి, మండల వ్యవసాయాధికారి వసంతరావు, వివిధ గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్మినా, కొన్నా కఠిన చర్యలు తప్పవు

**గజ్వేల్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**
గంజాయి అమ్మినా, తాగినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సైదా హెచ్చరించారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్కు చౌరస్తా వద్ద ఉన్న బీహార్, కర్ణాటక, రాజస్థాన్ కూలీలకు గంజాయిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి వచ్చేవారు జాగ్రత్తగా ఉండాలని, గంజాయి అమ్మినా, కొన్నా, తాగినా సమాచారం అందించాలని సూచించారు. వివిధ రాష్ట్రాలనుండి వచ్చి నివసించే వారి ఇళ్ళలో సోదాలు నిర్వహించారు.


కూలీలతో మాట్లాడుతున్న గజ్వేల్ సిఐ సైదా

# మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**చేర్యాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**
మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై స్థానిక హైస్కూల్‌లోని విద్యార్థిని, విద్యార్థులకు చేర్యాల ఎస్సై దామోదర్ అవగాహన కల్పించారు. సిద్దిపేట జిల్లా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు కమ్యూనిటి పోలిసింగ్‌లో భాగంగా బాల బాలికల రక్షణ మహిళల రక్షణ గురించి ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల, పట్టణాలలో మహిళలు ఎవరైనా మానసికంగా శారీరకంగా గృహహింసకు గురైతే వెంటనే మహిళా పోలీస్ స్టేషన్‌కు రావాలని సూచించారు. సమస్య తీవ్రను బట్టి భార్య, భర్తతో పాటు పిల్లలకు రెండు మూడు సార్లు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. షీటీమ్స్ పోలీసులు మహిళలు, విద్యార్థుల భద్రత, రక్షణ కొరకు పని చేస్తున్నాయని ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురి చేసిన, మానసికంగా శారిరకంగా హించిన, సోషల్ మీడియాలో ఫోటోలను మార్ఫి వేధింపులకు గురి చేసిన వారి వివరాలను షిటీమ్ పోలీసులకు సమాచారం ఇస్తే ఆకతాయిలను పట్టుకొని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశలో ఉన్నతంగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని, చదువుతో పాటు క్రమ శిక్షణ కలిగి ఉండి తల్లి తండ్రులకు, పెద్దలను, గురువులను గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, షాటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్ళు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్ళు కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై దామోదర్

## గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ముఖ్యం : జడ్పీ చైర్మన్ రోజా రాధాకృష్ణశర్మ


మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లను సన్మానిస్తున్న జడ్పీ చైర్మన్ రోజాశర్మ

**గజ్వేల్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**
గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ రోజారాధాకృష్ణశర్మ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ జెడ్‌పిటిసి పంగ మల్లేశం ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్న గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్‌పి చైర్మన్ రోజారాధాకృష్ణశర్మ, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యే యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు పాల్గొని మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రి హరీష్‌రావుల చొరవతో ప్రతి గ్రామపంచాయతీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, దానికి ముఖ్యంగా గ్రామ సర్పంచ్‌ల పాత్ర ఎంతో ఉందన్నారు. సర్పంచ్‌లను సన్మానించాలనే మంచి ఆలోచన జెడ్‌పిటిసి పంగ మల్లేశంకు రావడం అభినందనీయమన్నారు. సర్పంచ్‌లు మాజీలు కావడంతో బాధపడవద్దని, మాజీలు కావడమంటే సీనియర్ సర్పంచ్‌లు అవ్వడమేనని వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింత మంచి పదవులు సంపాదించేందుకు ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ పార్టీలో పనిచేయాలని సూచించారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మెజార్టీ రాకున్నా రాజకీయం చేస్తున్నారని, బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, తమ కార్యకర్తలను రెచ్చగొడితే సహించేదిలేదన్నారు. జిల్లాలో మూడు ఎమ్మెల్యేలు, ఒక ఎంపి మన పార్టీకి చెందిన వారే ఉన్నారని, వారికి భయపడాల్సిన అవసరంలేదని చెప్పారు. అనంతరం మాజీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను శాలువాలతో సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ, రాజిరెడ్డి, న్యాయవాది అశోక్‌రెడ్డి, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-హల్దీ వాగులోకి గోదావరి నీటి విడుదల**
**-తూంకుంట నర్సారెడ్డి, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి**

**గజ్వేల్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**
ప్రతిపక్షాలను రెచ్చగొట్టే ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం నీటిపారుదల శాఖ ఎస్ఈ వేణు, ఈఈ నారాయణ ఆధ్వర్యంలో గజ్వేల్ మండలం కొడకండ్ల వద్ద ఉన్న చెక్‌డ్యాం నుండి గోదావరి జలాలను హల్దీ వాగులోకి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డిలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడే ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టును ఏర్పాటు చేశారని, దానిని రీడిజైన్ పేరుతో కాళేశ్వరం, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టులు నిర్మించి లక్షల కోట్లు దోచుకున్నారన్నారు. ముత్యంరెడ్డి హయాంలోనే హల్దీవాగు లాంటి సుమారు 30 చెక్‌డ్యాంలను నిర్మించారని, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీలేదన్నారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగంగానే గోదావరి జలాలను హల్దీవాగుకు పంపించడం జరిగిందన్నారు. రోజుకు 0.5 టిఎంసిల నీటిని విడుదల చేయనున్నట్లు, వీలైన వెయ్యి క్యూసెక్కులతో నీటిని వదులుతామన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డిఈ ఉమామహేష్, ఏఈ భాగ్యలక్ష్మి, కుకునూర్‌పల్లి, గజ్వేల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, కొడకండ్ల మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, కిసాన్‌సెల్ జిల్లా కార్యదర్శి అజ్గర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాతర్‌పల్లి లక్ష్మణ్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.


గోదావరి నీటిలో పూలు చల్లుతున్న నర్సారెడ్డి తదితరులు

## నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన రెండు వైన్స్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు**


విలేకరులతో మాట్లాడుతున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**
నియమ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నా జిల్లా కేంద్రంలోని రెండు వైన్ షాపులపై ఎక్సైజ్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) డిమాండ్ చేశారు. సిద్దిపేటలో శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడారు. రాజీవ్ రహదారి పొన్నాల గ్రామ సమీపంలో ఉన్న వైన్‌షాపులో మద్యం తాగి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో వైన్స్ ఎదుట రోడ్డుపై ప్రమాదానికి గురై ఓ వ్యక్తి మృతి చెందాడని తెలిపారు. రాజీవ్ రహదారికి 500 మీటర్ల లోపు ఉండాల్సిన వైన్స్ ముచ్చటగా మూడు గజాల దూరం కూడా లేదన్నారు. ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో పడి అనుమతులు అందజేయడం సరికాదన్నారు. పొన్నాల వద్ద రాజీవ్ రహదారికి అనుకొని ఉన్న వైన్స్‌ను వెంటనే తొలిగించాలన్నారు. అలాగే మెదక్ రోడ్డులో ప్రభుత్వ బాలుర పాఠశాల, ఇంటర్ కళాశాల ఎదురుగా వైన్స్ ఏర్పాటు చేయడానికి అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పాఠశాలకు, కళాశాలకు ఎదురుగానే వైన్ ఏర్పాటు చేయడంతో విద్యార్థులు, బాటసారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించి వైన్స్‌లను తొలిగించాలని లేని యెడల జిల్లా మంత్రులకు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గయాజుద్దీన్, సంతోష్‌గౌడ్, నజ్జు, ఇమ్రాన్, నవాజ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- తొగుట ఎస్ఐ లింగం**


వాహనా దారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ లింగం

**తొగుట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్ఐ బి.లింగం అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సిద్దిపేట సీపీ డా॥అనురాధ అదేశాల మేరకు వాహనదారులకు, ప్రజలకు మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. మద్యం సేవించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపొద్దన్నారు. కారు నడిపే సమయంలో సీటు బెల్టు, ద్విచక్రవాహనం నడిపే సమయంలో హెల్మెట్ విధిగా ధరించాలన్నారు. వాహనాదారులు, ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతయన్నారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడుపొద్దన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించిన వాహనదారులపై జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల షాపుల తనిఖీలు


ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

**కోహేడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని పిఎసిఎస్, అశ్విని, అగ్రోస్,గ్రోమోర్ ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన ప్రతి డీలర్ తప్పకుండా 10 టన్నుల యూరియా తగ్గకుండా స్టాక్ చూసుకోవాలన్నారు. పిఓఎస్ మెషీన్ ద్వారానే అమ్మకాలు జరపాలన్నారు. స్టాక్ బుక్, బిల్‌బుక్ కలిగి ఉండాలన్నారు. లేదంటే ఎరువుల చట్టం 1985 ప్రకారం సదరు డీలర్‌పై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం మండలంలో 500 ఎంటి యూరియా అందుబాటులో ఉందన్నారు. రైతులు ఎరువులు తీసుకునే సమయంలో అధార్ కార్డు తీసుకొని వెళ్లాలన్నారు అధిక మోతాదులో ఎరువులు వాడరాదన్నారు. అవసరం ఉన్న మేరకే కొనుగోలు చేయాలన్నారు.

**కాండం తొలుచు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు**
మండలంలోని వరికోలు, శనిగరం గ్రామాలలోని వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, వ్యవసాయ శాస్త్రవేత్త విజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి అధికంగా ఉందని నివారణకు కార్బోఫ్యూరాన్ 3 జీ గుళికలు, 10 కేజీ/ఎసిఅర్ఈ వేప నూనె 1500 పిపిఎం 1లీ/ ఎసిఅర్ఈ లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా/లీ నీటికి వేప నూనె 1500 1లీ/ ఎసిఅర్ఈకి పిచికారి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, విస్తరణ అధికారులు శివకుమార్, రూప, మహిపాల్, రైతులు పాల్గొన్నారు.

## వివాహితతో అసభ్యకరంగా ప్రవర్తించిన విలేకరిపై కేసు

**చేర్యాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** చేర్యాల మండలంలో కొంత కాలంగా ఓ పత్రికలో పని చేస్తూ, వివాహిత పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని మహిళ భర్తతో పాటు బంధువులు పట్టుకుని చితకబాధి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘన చేర్యాల పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాధు మేరకు చేర్యాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వివాహిత గత కొంత కాలంగా చేర్యాల పట్టణంలో నివాసం ఉంటున్నారు. కాగా ఇదే గ్రామానికి చెందిన ఓవ్యక్తి విలేకరిగా చలామని అవుతూ ఇద్దరిది ఒకే గ్రామం కావడంతో అదే పరిచయంతో అప్పుడప్పుడు తరుచుగా తన ఇంటికి వెళ్తూ ఆ మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి తన ఫోన్‌లో మహిళకు తెలియకుండా ఫోటోలు, వీడియోలు చిత్రికరించి బ్లాక్ మెయిల్ చేయడంతో సదరు మహిళ ఇబ్బందులకులోనై తన భర్తతో పాటు బంధువులకు తెలిపింది. ఈ విషయంపై గురువారం సాయంత్రం మహిళ భర్త ఇంటికి పిలిపించుకుని మందలించిన వినకపోవడంతో భర్తతో పాటు బంధువులు చితకబాధి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కల్వర్టు ఢీ కొట్టిన ద్విచక్రవాహనం..వ్యక్తి మృతి

**బెజ్జంకి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ద్విచక్రవాహనం అదుపు తప్పి కల్వర్టును ఢీ కొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం అర్ధరాత్రి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బండిపెల్లి శ్రీనివాస్‌గౌడ్ ద్విచక్రవాహనం అదుపు తప్పి పక్కనే కల్వర్టును ఢీ కొట్టడంతో తలకు బలంగా గాయాలవడంతో మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## మెకానిక్‌లు,ఎలక్ట్రీషియన్ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా వీరన్న యాదవ్

**హుస్నాబాద్, ఫిబ్రవరి2, ప్రభాతవార్త**
మెకానిక్‌లు, ఎలక్ట్రీషియన్ అసోపియోషన్ గౌరవ అధ్యక్షునిగా హుస్నాబాద్ కు చెందిన మేకల వీరన్నయాదవ్ ఎన్నికయ్యారు. శుక్రవారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా జక్కుల రమేష్, గౌరవ సలహాదారులుగా బండారి బాలకిషన్, ఆడమల పుల్లారావు. ఉపాధ్యక్షులుగా వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, కోశాధికారిగా చిరంజీవి, కార్యదర్శులుగా రాజురెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సంపత్, భూమయ్య, కృష్ణమూర్తి, సంపత్‌లను ఎన్నకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు వీరన్నయాదవ్ మాట్లాడుతూ మోకానిక్‌లు, ఎలక్ట్రీషియన్‌ల కలసి అసోసియేషన్‌కు ఏర్పాటు చేయడం శుభపరినాయం అని ఎలక్ట్రీషన్, మెకానిక్ సేవలు వినియోగించుకోని కుటుంబం ఉండదన్నారు. సమాజ రుగ్మతలను రిపేర్ చేసి ఒక లక్ష్యం వైపుగా నడిపించేది ఇలాంటి కార్మికులే అన్నారు. సమాజ బాద్యతల పట్ల కూడా వారి బాద్యతలను నిర్వ హించాలన్నారు. ఎన్నికల సమయంలో మెకానిక్‌లు అడిగిన ఆటోనగర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## రక్తదాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**హుస్నాబాద్, ఫిబ్రవరి2, ప్రభాతవార్త**
ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్‌లో 24/7 అర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిర్వహించనున్న రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నిర్వహకులు ఇల్లందుల అజయ్, గట్టు సాయికృష్ణ, పిన్న రాజు, హరిప్రసాద్, గుగులోతు తిరుపతి, కమల్‌లు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో నిర్వహించనున్న రక్తదానం శిబిరాన్ని పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఈ శిభిరం ఉంటుందని కావున ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసి మరికొందరికి ప్రాణదానం చేయాలన్నారు.

## సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎస్ఐ మహేష్


వ్యాపారులకు నోటీసులు అందిస్తున్న ఎస్ఐ మహేష్

**హుస్నాబాద్, ఫిబ్రవరి2, ప్రభాతవార్త**
వ్యాపార సముదాయాలు, దుఖాణాల ఎదుట యజమానులు సిసి కెమోరాలను తప్పకుండా అమర్చుకోవాలని ఎస్ఐ తోట మహేష్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని వ్యాపార, వాణిజ్య కేంద్రాలు దుఖాణాలను ఎస్ఐ మహేష్ సందర్శించారు. ఏర్పాటు చేసే సిసి కెమేరాలకు సరైన భద్రత చర్యలు పాటించాలని యజమానులకు నోటీసులు జారీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా ప్రాతినిధ్య చట్టం 2019 ప్రకారం వర్తక. వ్యాపార కేంద్రాల ఎదుట తప్పకుండా కెమోరాలు ఏర్పాటు చేసుకోవాల్సిన బాద్యత ఉందన్నారు. ఒక్క సిసి కెమేరా 100 మంది పోలీసులతో సమానం అని, నేరం జరిగితే నేరస్తులను గురినతం చేందుకు సిసి కెమేరాలు ప్రత్యక్ష సాక్షులుగా ఉపయోగపడతాయన్నారు. అంతేకాకుండా ప్రతీ ఒక్కరు కూడా వారి ఇండ్లకు సైతం కెమేరాలు ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని సూచించారు.

## ఆలోచించే శక్తి గణితం ద్వారే సాధ్యం : ఎస్ఐ వివేక్


మాట్లాడుతున్న ఎస్ఐ వివేక్

**అక్కన్నపేట, ఫిబ్రవరి2, ప్రభాతవార్త**
ప్రతీ విషయంపై క్షుణ్ణంగా ఉండడంతో పాటు సమస్యలు వచ్చినప్పుడు ఆలోచించే శక్తి గణితం ద్వారానే సాధ్యమౌతుందని అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గణితంలో రానించే దారు మిగితా సబెక్టుల్లో సైతం మందంజలో ఉంటారన్నారు. తాను సైతం గణిత విద్యార్థినే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షులు చందా మురళీదర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి అందె సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్‌తో పాటు అధ్యాపక బృధం పాల్గొన్నారు.

**-విజేతలను అభినందించిన మండల విద్యాశాఖ అధికారి...**
గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థుల వివరాలు సంఘం అధ్యక్షులు చందా మురళిధర్ ప్రకటించారు. గెలుపొందిన వారిలో మల్లంపల్లి, రామవరం పాఠశాలల విద్యార్థులు హర్షవర్ధన్ ,శైలజలు మొదటి స్థానంలో నిలువగా ద్వితియ స్థానంలో జనగామ పాఠశాలకు చెందిన విద్యార్థి అక్షయ, తృతియ స్థానంలో గౌరవెల్లికి చెందిన నందిని, గోవర్ధనగిరికి చెందిన తెజశ్వినిలు విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి నరసింహారెడ్డితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు రంగా నాయక్‌లు అభినందించారు.

## రోడ్ల నిర్మాణానికి 100కోట్లు మంజూరు చేయండి

**హుస్నాబాద్, ఫిబ్రవరి2, ప్రభాతవార్త**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో నాలుగు ఆర్ అండ్ బి రోడ్ల నిర్మానానికి రూ 100కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి, హుస్నాబాద్ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ శుక్రవారం రోజున కరీంనగర్ ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు రోడ్లు భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆర్ అండ్‌బి సెక్రటరీలను కోరినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా విడుదల చేసిన ప్రకటనలో హుస్నాబాద్ నుండి రామవరం వరకు 11.5కిలోమీటర్ల దూరానికి 25కోట్లు, అంతకపేట నుండి కొత్తకొండ వరకు 25వేల కోట్లు, గన్నేరువరం నుండి బెజ్జంకి వరకు25కోట్లు రాంనగర్‌తండా నుండి మడిపల్లి క్రాస్ వరకు 25కోట్లు మంజూరు చేయాలని కోరినట్లు సూచించారు.

## పాన్, బేకరీ షాపుల తనిఖీలు


దుకాణాల యజమానులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కోహేడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గల పాన్ షాపులను, బేకరీ షాపులను పోలీసులు శుక్రవారం తనిఖీలు చేశారు. పాన్ షాపులు, బేకరీ షాపులలో నిషేధిత మత్తు పదార్థాలు ఉన్నాయోమేనని పోలీసులు తనిఖీ చేశారు. అనంతరం సీసీటివిల ప్రాముఖ్యతపై అన్ని షాపుల యజమానులకు అవగాహన కల్పించారు. షాపుల ఎదుట సీసీటివిల కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## 5న మిరుదొడ్డిలో ఆధార్ కేంద్రం ఏర్పాటు

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ఈనెల 5 నుంచి మిరుదొడ్డిలో అధార్ నమోదు సవరణల కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మీసేవ ప్రతినిధి కుంట లక్ష్మణ్ తెలిపారు. అధార్ నమోదు సవరణలతో పాటు మొబైల్ నెంబర్, ఈమెయిల్ లింక్, చిరునామా, బయోమెట్రిక్, కొత్త అధార్, పుట్టిన తేదీ, పేరులో మార్పులు చేసుకోవచ్చునని తెలిపారు. అవకాశాన్ని మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



కుకునూరుపల్లి తహసీల్దార్‌కు సమ్మె నోటీసు అందిస్తున్న దృశ్యం

## 16న కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి

**కొండపాక, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** కార్మిక వ్యతిరేక విధానలు అవలంభిస్తు కార్పొరేటు వ్యవస్థలకు కొమ్ము కాస్తున్న బిజెపిని ప్రభుత్వన్ని తరిమి కొట్టాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డికి గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదిన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టలను, 2022లో తెచ్చిన విద్యుత్ సవరణ చట్టన్ని, రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బర్మ కొమురయ్య, ఉమ్మడి మండలం అధ్యక్ష్య కార్యదర్శులు అరుట్ల నర్సింలు, జలిగామ ప్రభాకర్, నాయకులు సాయిలయ్య, సాయి కుమార్, రవికుమార్, నరహరి, పోచ్చయ్య, లక్ష్మణ్, లక్ష్మినర్సవ్వ, వెంకటవ్వ, బిక్షపతి, కనకయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



వాహనదారునికి పూలు అందజేస్తున్న ఎస్ఐ శంకర్

**మర్కుక్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగివుండాలని ఎస్ఐ శంకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించి వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు సురక్షిత ప్రయాణం ద్వారా క్షేమంగా గమ్యం చేరాలంటే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనదారులు వాహన పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలన్నారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారులకు పూలు అందజేసి హెల్మెట్ వాడాలని సూచించారు.

## పాలకవర్గాన్ని సన్మానించిన గ్రామస్థులు



మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ రాములుగౌడ్

**మర్కుక్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):** గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల, పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామ పాలకవర్గాన్ని శుక్రవారం గ్రామస్తులు, మాజీ సర్పంచ్ రాములుగౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి గోలి నరేందర్, మాజీ సర్పంచ్ రాములుగౌడ్‌లు మాట్లాడుతూ ప్రస్తుతం పనిచేసిన పాలకవర్గం గ్రామాన్ని అన్ని విధాలుగా ఎంతో అభివృద్ధి చేశారని అభినందించారు. భవిష్యత్తులో పదవి ఉన్నా లేకున్నా గ్రామ అభివృద్ధి కోసం కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లడ్డూ, పులిహోర విక్రయాలకు వేలం

**హుస్నాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** మండలంలోని పొట్లపల్లిలో గల శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో లడ్డూ, పులిహోర ప్రసాద విక్రయాలకు 16 లక్షల 1 వెయ్యి రూపాయలకు టెండర్ వేసి పోగులేటి అనిత దక్కించుకున్నట్లు ఆలయ ఈవో కిషన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా విడుదల చేసిన ప్రకటనలో టెండర్‌వేలంలో దేవాదాయ,ధర్మాధాయ సిద్దిపేట డివిజన్ పరిశీలకులు రంగారావుతో పాటు ఆలయ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నట్లు తెలిపారు.ఇక వ్యయ టెండర్లలో వైట్ పేడల్స్‌కు రూ 2లక్షల 33వేలు వీరబ్రహ్మాచారికి,పూల అలంకరణకు రూ35వేలు చెప్యాల శ్రీధర్,ఎలక్రికల్ డెకరేషన్‌కు ఎండి అయూబ్‌పాషాకు, 1లక్ష 30వేలు,టెంటు సామాగ్రికి రూ49వేలు,రంగులు సున్నాలకు 1లక్ష59వేలు చంద్రయ్యలకు ఇవ్వాల్సి ఉందని మిగతా టెండర్లను ఈనెల 6వ తేదీన మంగళవారం రోజున నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

## ఉపాధి హామీ దినోత్సవ సంబరాలు



ఉపాధిహామీ దినోత్సవ సంబరాలు జరుపుకుంటున్న కూలీలు

**వర్గల్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):** గౌరారం గ్రామంలో శుక్రవారం ఉపాధిహామీ దినోత్సవ సంబరాలను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ నవీన్, ఫీల్డ్ అసిస్టెంట్ పూదరి కరుణాకర్ ఉపాధిహామీ కూలీలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలకు వంద రోజుల పని అందించడం సంతోషంగా ఉందన్నారు. పనిలేని కూలీలకు పని కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మజీద్‌పల్లి గ్రామ పాలకవర్గానికి సన్మానం

**వర్గల్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని మజీద్‌పల్లి గ్రామంలో సర్పంచ్ పదవీకాలం పూర్తయినందున శుక్రవారం పాలకవర్గాన్ని గ్రామ ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఐదు సంవత్సరాల కాలంలో గ్రామంలో ఎంతో అభివృద్ధి చేశారని, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించినట్లు వారు చెప్పారు. పదవిలో ఉన్నా లేకున్నా గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని బబ్బూరి లతా శివరాములుగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లతా రమేష్‌గౌడ్, గ్రామ మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మజీద్‌పల్లి పాలకవర్గాన్ని సన్మానిస్తున్న ప్రత్యేకాధికారి

# క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**నర్సాపూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రత్యేక వాస్తు పూజలు నిర్వహించి పూర్ణాహుతి, వాస్తుహోమం, పుణ్యావాచనమ్ వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించి కార్యాలయంలోకి ప్రవేశించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీతాలక్ష్మారెడ్డి పోటీ చేసి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటిసారి క్యాంపు కార్యాలయంలో అడుగుపెడుతున్న నేపథ్యంలో ఆమె పురోహితులు హరిప్రసాద్‌శర్మ పూర్ణాహుతి, వాస్తు హోమం నిర్వహించి క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జడ్పి ఛైర్‌పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పంబళ్ళ బిక్షపతి పాల్గొని సునీతాలక్ష్మారెడ్డి శుభాకాంక్షలు



క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బిఆర్ఎస్ నాయకులు

తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్ర శేఖర్, నాయకులు జ్ఞానేశ్వర్‌గుప్త, కుమ్మరి నాగేశ్, రింగుల ప్రసాద్, సాగర్, ఆంజనేయులుగౌడ్, చౌటి బాల్‌రాజు, సుధాకర్‌రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అండగా ఉంటా..

### - మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త) :** బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని, అందరికీ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఫరూఖ్‌నగర్ మండలంలోని అయ్యావా రిపల్లి, చించోడ్, మొగిలిగిద్ద, ఎల్లంపల్లి, రంగంపల్లి, కందివనం, దేవునిపల్లి, ఉప్పరిగడ్డ, పీర్లగూడ, దొంతికుంటతండా తదితర గ్రామా లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి మాట్లాడారు. ఈ సం దర్భంగా అయ్యవారిపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే అంజ య్యయాదవ్ రావడంతో స్థానిక నాయకుడు రమేష్, తదితర బీఆర్ ఎస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడు తూ... బీఆర్ఎస్ పార్టీ గత 10 ఏళ్లు అధికారంలో ఉండి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని అవి ప్రజల మనస్సులో చీరస్థా యిగా నిలిచాయని ఆయన అన్నారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడొద్దని ప్రజా సమస్యలపై అధికార పార్టీని నిలదీయాలని సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న ప్రతి కార్యకర్త తనను నేరుగా కలిసి వివరించవచ్చునని, సమస్యల పరిష్కారం కోసం అందరం కలిసి పనిచేద్దామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు

**మేడ్చల్, ఫిబ్రవరి 2. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ప్రత్యేక అధికారులు విధుల్లో చేశారు. ఈ నెల 1 వ తేదీన గ్రామ సర్పంచ్‌లు పదవీ విరమణ పొందడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకు శ్రీకారం చుట్టింది. మేడ్చల్ మండలంలో ఉన్న 17 పంచాయతీలకు కలెక్టర్ ఆదేశాలతో ప్రత్యేక అధికారులను నియమించబడ్డారు. అందులో బండమాదారం గ్రామ పంచాయతీకి మేడ్చల్ ఏఓ అర్చన, డబిల్‌పూర్, రాజబొల్లారం గ్రామాలకు కీసర ఎంపిఓ వినూత్న, గౌడవెల్లికి మేడ్చల్ తహసీల్దార్ శైలజ, కోనాయిపల్లి, లింగాపూర్ గ్రామాలకు మేడ్చల్ ఎండిఓ పద్మావతి, మైసిరెడ్డిపల్లి, మునీరాబాద్ గ్రామాలకు మేడ్చల్ ఎంపిఓ రవి, నూతన్‌కల్‌కు జిల్లా వ్యవసాయ అధికారి మేరీ రేఖ, పూడూర్‌కు జడ్పి సిఈఓ దేవ సహాయం, రాయిలాపూర్‌కు జిల్లా హార్టికల్చర్ అధికారి నీరజ గాంధీ, రాజబొల్లారం తండాకు జిల్లా కో ఆపరేటీవ్ అధికారి శ్రీనివాస మూర్తి, రావల్‌కోల్ ఎస్‌డిసి వంశీ మోహన్, సైదోనిగడ్డ తండాకు మేడ్చల్ డిటి దిలీప్ కుమార్, సోమారం గ్రామానికి ఎస్సీ కార్పోరేషన్ ఈడి బాలాజీ, శ్రీరంగవరం గ్రామానికి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ ఖాసిం, ఎల్లంపేట గ్రామానికి జిల్లా మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ లింగస్వామిలను నియమించారు. వారు గ్రామ పంచాయతీలకు వెళ్లి మినిట్స్ పుస్తకాల్లో సంతకాలు చేసి ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు తీసుకున్నారు.

## 18 ఏళ్లుగా పేదలకు అండగా ఉపాధి హామీ పథకం

### -ఏపీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్

**బంట్వారం,ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త) :** గత 18 ఏళ్లుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేదలకు ఆదుకుంటుందని జిల్లా ఏపీవో ల సంఘం అధ్యక్షుడు సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించి, 18 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా సిబ్బంది కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఎంతో అండగా ఉంటున్నా పథకం ఈజీఎస్ అని చెప్పారు. బంట్వారం లాంటి మారుమూల మండలంలో ప్రతిఏటా వేల మంది కూలీలకు వేసవిలో ఉపాధిని కల్పించి ఆదుకుంటుందని చెప్పారు. ఈ పథకాన్ని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని కొనియాడారు. ఇకముందు సైతం ఈ పథకం ఇలాగనే కొనసాగాలని ఆయన ఆశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, అధికారులు సుపరిండెంట్ సుశీల్ కుమార్ షిండే, జూనియర్ అసిస్టెంట్ షఫీ, ఈజీఎస్ సిబ్బంది టీఏలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**కొల్చారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారం గ్రామ శివారులో లోతువాగు మూలమలుపు వద్ద హైదరాబాద్, మెదక్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికి అక్కడే మృతి చెందారని ఎస్ఐ మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. ద్విచక్ర వాహనంపై నర్సాపూర్ నుంచి కొల్చారం వస్తున్న క్రమంలో వాహనం అదుపుతప్పి బోల్తా పడటంతో కొల్చారం గ్రామానికి చెందిన మహమ్మద్ (వార్డు సభ్యులు) (47), క్షతగాత్రుడు కాగా ఆరీఫ్ (58) అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. మహమ్మద్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు. ఇద్దరు మిత్రులు రోడ్డు ప్రమాదంలో కానరాని లోకాలకు చేరిపోడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయ.

## ప్రజాభిమానం చూరగొన్నవాళ్లే నిజమైన నాయకులు

### -కాంగ్రెస్ సీనియర్ నేత రవీందర్‌నాయక్

**ఆమనగల్లు, ఫిబ్రవరి02, ప్రభాతవార్త** అంకితభావంతో ప్రజలకు సేవ చేసి సుస్థి రంగా వారి అభిమానాన్ని చూరగొన్న వారే నిజమైన నాయకులని కాంగ్రెస్ సీనియర్ నేత, మేడిగడ్డ నాయక్ రవిందర్‌నాయక్ అన్నారు. రాజకీయనాయకులకు పదవులు అలంకార ప్రాయమేనని, అంతిమ లక్ష్యం మాత్రం ప్రజాసేవే ఉండాలన్నారు. ఆమన గల్లు మండలం మేడిగడ్డ గ్రామ పంచాయతీ పాలకవర్గం తమ పదవి బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేసిన సంధర్బంగా గ్రామనాయక్ రవిందర్‌నాయక్ ఆధ్వ ర్యంలో గ్రామ పెద్దలు వారిని ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అంబర్‌సింగ్‌తోపాటు పాలకవర్గం సభ్యులను శాలువాతో సత్కరించారు. ఈ సంధర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రవిందర్‌నాయక్ తాజా మాజీ పాలకవర్గం సేవలను కొనియాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధుల పాత్ర కీల కమన్నారు. విశ్వాసంతో ప్రజలు ఎన్నుకుంటారు కాబట్టి విధిగా వారి నమ్మకానికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. నిస్వార్థంతో చేసే అభివృద్ధి కార్య క్రమాలు ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోతాయని రవిందర్‌నాయక్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఐదేళ్ళుగా గ్రామాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. సన్మానించిన వారిలో నేనావత్ శంకర్‌నాయక్, పరమేశ్వర్, వద్యావత్ పాండునాయక్, తావుర్యనాయక్, వద్యావత్ శంకర్‌నాయక్, నేనావత్ రాములునాయక్, దిల్లర్ కృష్ణనాయక్, పురుషోత్తంనాయక్, శ్రీను, దేశ్య, పురుషోత్తం, శ్రీను, మణిపాల్, రఘునాయక్, జయరాంనాయక్, రమేశ్, సిమ్రా న్‌కుమార్, సోమ్లు, నరేష్, తదితరులు ఉన్నారు.

## బోధించి ఆకట్టుకున్న ఒకరోజు ఉపాధ్యాయులు

**ఆమనగల్లు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలకు చెందిన 54మంది విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు భోధించి ఆకట్టుకున్నారు. జకియోద్దిన్ కలెక్టర్, దేవేందర్ డీఈఓ, పవన్ కళ్యాణ్ హెచ్ఎంలుగా వ్యవహరించి స్వయం పాలనను పర్యవేక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు విద్యాభిమా నులు స్వయం పాలనను తిలకించి చిన్నారులను అభినందించారు. సాయంత్రం పాఠశాలలో ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి ప్రతిభచాటినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జిల్లెల సుదర్శ న్‌రెడ్డి, దూసకంటి శ్రీధర్, రామస్వామి, నిరంజన్, మహేశ్, ఆచారి, క్రాంతి కుమార్, వెంకటయ్య, రాంజి, లీలావతి, జ్యోతి, వరలక్ష్మి, వనిత, జయరాణి తదితరులు ఉన్నారు.

## సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తి..బాధ్యతలు చేపట్టిన అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, పిబ్రవరి 2 (ప్రభాతవార్త):** ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న సర్పంచ్‌లు శుక్రవారం పదవి విరమణ చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని 24 గ్రామ పంచాయితీలలో ప్రత్యేక అధికారులు భాద్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పంచాయితీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారులు భాద్యతలు స్వీకరించి రికార్డులకు తీసుకున్నారు. రానున్న రోజులలో ప్రజలకు ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండి సేవలందిస్తారు.

## ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి

**యాచారం ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో కొనసాగుతున్న తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల శంషాబాద్ నందు ఫిబ్రవరి 4న ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలల అడ్మిషన్లకు సంబంధించిన ప్రవేశ పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపల్ కూకుట్ల యాదయ్య ఒక ప్రకటనలో తెలి పారు. ఎవరైనా విద్యార్థులు హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకో నట్లయితే వెంటనే చేసుకోవాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు హాల్ టికెట్‌లో పేర్కొనబడిన ఫోన్ నెంబర్‌ను సంప్రదించి అడ్రస్ తెలుసుకోవాలని సూచించారు.హాల్ టికెట్‌లో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల,శంషాబాద్‌గా ఉంటే వారు ఈ పాఠశాల ప్రస్తుతం యాచారం మండల కేంద్రంలోని డేవిడ్ మెమోరియల్ కళాశాలకు హాజరై పరీక్ష రాయవలసి ఉంటుందని విద్యార్థులు,వారి తల్లిదండ్రులు దీన్ని గమనించి పరీక్ష కేంద్రానికి ఉదయం 8 గంటల వరకు చేసుకోవాలని సూచించారు.విద్యార్థులను ఎట్టి పరిస్థితులలోను 10 : 10 గంటల తర్వాత పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబడదన విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రవేశపరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు ప్యాడ్ ,పెన్సిల్ ,పెన్ను వంటివి తప్పనిసరిగా తీసుకరావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## సర్పంచ్‌ల కృషి భేష్ : మాజీ ఎమ్మెల్యే

**యాచారం ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :** గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్‌లు సమన్వయంతో సమిష్టిగా గ్రామాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం యాచారం మండల పదవీ విరమణ పొందిన సర్పంచ్‌లు పిఏసిఎస్ ఛైర్మన్,డైరెక్టర్లు పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్‌లు మాజీ ఎమ్మెల్యేను కలిశారు.

# మనిషి నిత్య జీవితంలో గణితం ఒక భాగం : ఎంఇవో

**కొండపాక, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**
గణితం మనిషి నిత్య జీవితంలో ఒక భాగమని మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండపాక బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం విఠల్‌నాయక్ ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత పరిజ్ఞానం పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితంలో ప్రతిభ కలిగి ఉన్నవారు అన్ని రంగల్లో ముందుంటారన్నారు. ఈ రోజు ఈ పోటీ పరీక్షలో పాల్గొనే విద్యార్థులందరు మండల స్థాయిలో ఉత్తములేని తెలిపారు. మనం చదిదే చదువు తల్లిదండ్రులు గర్వపడే విధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కొండపాక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిలు మొదటి స్థానంలో వి. జాహ్నవి, రెండవ స్థానంలో కె.అనూష, ఖమ్మంపల్లి పాఠశాలకు చెందిన భార్గవి, వైష్ణవిలు సంయుక్తంగా తృతీయ స్థానం పొందారు. తెలుగు మీడియంలో సిర్సనగండ్లకు చెందిన అస్మిత ప్రథమ స్థానం, మౌనిక ద్వితీయస్థానం, దుద్దెడపాఠశాలకు చెందిన అనుష్క తృతీయస్థానం పొందారు. అదేవిధంగా కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో ఈ సందర్భంగా హెచ్ఎం సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని



గణిత పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలను అందించిన దృశ్యం

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి గణిత ప్రతిభా పరీక్షలు ప్రతి యేటా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. కుకునూరుపల్లి ఇంగ్లీష్ మీడియం విద్యార్థి భానుప్రసాద్ మొదటి, ద్వితీయ స్థానం డి. కార్తీక్, చిన్నకిష్టాపూర్ పాఠశాల నుండి తృతీయ స్థానంలో ఆర్, కీర్తన, మంగోల్ పాఠశాల నుండి బి. అక్షత నిలిచారు. తెలుగు మీడియం నుడి తిప్పారం పాఠశాల నుండి ప్రథమ స్థానంలో బి.మనోజ్ కుమార్. కుకునూరుపల్లి పాఠశాల నుండి కయిరుద్దిన్ రెండవ స్థానం, మూడవ స్థానం సాదియా అంజుమ్ నిలించారు. కార్యక్రమంలో కొండపాక బాలికల ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు హారతి, కనకయ్య, రామస్వామి తదితులు పాల్గొన్నారు.



రెడ్డిపల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న అశోక్‌గౌడ్

## గ్రామస్థులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా

### ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుడ్డి అశోక్‌గౌడ్

**నర్సాపూర్, ఫిబ్రవరి 2.ప్రభాతవార్త:** రెడ్డిపల్లి గ్రామ ప్రజలకు సేవచేసే బాగ్యం కలగడం తన అదృష్టమని మాజీ ఉప సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుడ్డి అశోక్‌గౌడ్ అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీల పాలక వర్గం పదవీ కాలం ముగిసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ వారిని శాలూవాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆంజనేయులుగౌడ్ ఆయన మాట్లాడుతూ ఉప సర్పంచ్‌గా అశోక్‌గౌడ్ రెడ్డిపల్లి గ్రామానికి ఎంతో సేవ చేశాడన్నారు. ప్రజలు ఉంచిన బాధ్యతను వమ్ము చేయకుండా 5 సంవత్సరాలపాటు ఎటువంటి అవక తవకలు లేకుండా సేవ చేశాడని చెప్పారు. అనంతరం అశోక్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామస్తులు ఉప సర్పంచ్‌గా అవకాశం ఇవ్వడం తన అదృష్టమని గ్రామస్తుల రుణం తీర్చుకోలేనిదన్నారు.

## వైకుంఠ రథం, ఫ్రీజర్ బహూకరణ

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** మండల పరిధి కామారం గ్రామ పంచాయతీకి దేవి పరిశ్రమ, గర్గ్ స్టీల్ పరిశ్రమ వారి సౌజన్యంతో వైకుంఠదామం, ఫ్రీజర్‌ను శుక్రవారం ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీవో గిరిధర్ రెడ్డి సమక్షంలో పంచాయతీ కార్యదర్శి సుహాసినికి అందించారు. చివరి మజిలికి గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండటానికి పరిశ్రమ యజమాని రాజేంద్ర ప్రసాద్, అగర్వాల్ జ్ఞాపకార్థం బహుకరించినట్లు పరిశ్రమ ప్రతినిధులు ఆశీష్ అగర్వాల్,లక్ష్మణ్,వాహిద్,ప్రదీప్‌లు తెలిపారు. పరిశ్రమ యజమాన్యాన్ని మాజీ సర్పంచి యాదగిరి, గ్రామస్తులు, అధికారులు అభినందించారు. మరిన్ని సేవా కార్యక్రమాలను మండల వ్యాప్తంగా విస్తరించాలని పరిశ్రమ యజమాన్యాలను అధికారులు కోరారు.

## పంచాయతి పాలకవర్గానికి సన్మానం



రుద్రారం మాజీ సర్పంచిని సన్మానించిన దృశ్యం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** సర్పంచిగా పదవికాలం పూర్తయిన సందర్భంగా రుద్రారం గ్రామ ప్రజలు సర్పంచి మంచాల లక్ష్మణ్, పంచాయతీ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు సర్పంచిగా నన్ను గెలిపించి సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు ఆయన దన్యవాధాలు తెలిపారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేశానని, అలాగే సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కెజిబివి పాఠశాలలో వాయిస్ ఫర్ గర్ల్స్

**హత్నూర ఫిబ్రవరి 2: ప్రభాతవార్త:** హత్నూరలోని కెజిబివి పాఠశాలలో హైదరాబాద్ ఎన్‌జిఓ సంస్థ చేటిప్టన వాయిస్ ఫర్ గర్ల్స్ అనే కార్యాక్రమం జరుగుతుంది. పాఠశాలలో పదిరోజులపాటు జరిగే ఈకార్యాక్రమం ఈనెల 26న ప్రారంభమైంది. రోజువారిగా నిర్ధేశించిన ప్రకారం ఓక్కో అంశంపై కార్యక్రమాలనే చేపడుతూ విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నారు. శుక్రవారం పరిచయ్ కార్యాక్రమం సందర్భంగా ఆరోగ్యం, ప్రాథమిక హక్కులు,రుతుక్రమం,హింస, సంస్కృతి తదితర అంశాలపై విధ్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్నారు.కార్యక్రమంలో ఎన్‌జిఓ సంస్థ సభ్యులు,ప్రిన్సిపల్ పి.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డుకు చెందిన ఐలాపురం సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

## భూంపల్లి ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయ దంపతుల విరాళం

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** భూంపల్లి-అక్బర్‌పేట మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం అదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయ దంపతులు హరికృష్ణ, రాధపద్మజలు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షపతికి టిఎల్ఎం కొనుగోలు కోసం రూ.20 వేలు విరాళం అందజేశారు. పాఠశాలకు విరాళం అందించిన ఉపాధ్యాయ దంపతులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సర్పంచుల కాల పరిమితి

### ప్రత్యేక అధికారుల పాలన షురూ

**నందిగామ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** గ్రామపంచాయతీ పాలకమం డల పదవీకాలం ఈనెల ఫిబ్రవరి 1 నాటికి ముగియడంతో శుక్రవారం ప్రత్యేక అదికారుల పాలన మొదలైంది. మండలంలో 19 గ్రామ పం చాయతీలో ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. నం దిగామ అంతిరెడ్డి గూడ గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిగా ఎంపిడివో బాల్‌రెడ్డి, మేకగూడ రంగాపూర్‌లకు డి.శ్రీనివాస్, చేగూ రు, బండోనిగూడలకు తహసీల్దార్ అయ్యప్ప, వీర్లపల్లి ,అప్పరెడ్డి గూ డలకు మోత్కుల గూడలకు కే నరేష్‌రెడ్డి, మామిడిపల్లి, మొదల్ల గూడలకు కే.లక్ష్మయ్య వెంకమ్మగూడ సర్సప్పగూడలకు కవిత ప్రవం తి, కణశాంతివనం బుగ్గొనిగూడలకు హేమంత్, చాకలి దనిగుట్ట తండా, తాళ్లగూడలకు విష్ణువర్ధన్‌గౌడ్‌లను నియమించినట్లు ఎంపి డివో బాల్‌రెడ్డి పేర్కొన్నారు.

## నూతన అధ్యక్షుడికి ఎమ్మెల్యే సన్మానం

**ఆమనగల్లు, ఫిబ్రవరి02, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల పెయిం టర్ సంఘం నూతన అధ్యక్షుడిగా వస్పుల మహేశ్ ఎన్నికయ్యారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆయన నివాసంలో శుక్ర వారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సంధర్భంగా ఎమ్మెల్యే మహేశ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ కెఎన్ఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్‌బాబా ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. పెయింట్ కార్మికులు ప్రజలకు మె రుగైన సేవలందించాలని ఆకాక్షించాలని, సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## దైవభక్తితోపాటు దేశభక్తి ఉండాలి

### చేగూరు సింగిల్ విండో ఛైర్మన్ అశోక్

**నందిగామ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** దేశం మనకేమిచ్చిందని కాదు ..దేశం కోసం మనమేం చేస్తున్నామో ముఖ్యమని దైవభక్తితో పాటు దేశభక్తి కూడా అవసరమేననీ చేగూరు సింగిల్ విండో ఛైర్మన్ అశోక్ స్పష్టం చేశారు. అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట మ హోత్సవంలో భాగంగా నందిగామ మండలం నర్సప్పగూడలో సొం త ఖర్చులు వెచ్చింది అన్నదానం నిర్వహించిన గోవిందు కర్ణప్పను తా జ మాజీ సర్పంచ్ గోవింద్ అశోక్ ఆధ్వర్యంలో శు క్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతనతోపాటు దైవభక్తిని దేశభక్తిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు గోవింద్ శేఖర్ శ్రావణ్ భూపాల్ బాలప్ప విజయ్ నిర ంజన్‌గౌడ్, ఆంజనేయులు మోసిన్ రాజు జటావత్‌లక్ష్మణ్ నాయక్, నవాబు పేట రాజశేఖర్‌గౌడ్, విద్యాకమిటీ ఛైర్మన్ జాంగార్ రాములు అభిమానులు పాల్గొన్నారు.



హుసెల్లిలో ప్రత్యేకాధికారి,పంచాయతీపాలకవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

## హుసెల్లిలో పాలకవర్గానికి సన్మానం

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మండలంలోని హుసెల్లి గ్రామంలో శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి ప్రత్యేక అధికారిగా నియామకం అయిన ఎంపిడిఓ సిరిపురం వెంకట్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ సుధారాణివెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు నర్సింహారెడ్డి, సంగన్న, మల్లన్న, లతీఫ్, షౌకత్‌లను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, జూనియర్ అసిస్టెంట్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాలక వర్గాన్ని సన్మానించిన కార్మికులు



పంచాయతీ పాలక వర్గాన్ని సన్మానిస్తున్న పంచాయతీ కార్మికులు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మండలంలోని కల్బేమల్ గ్రామంలో శుక్రవారం పంచాయతీ పాలకవర్గాన్ని పంచాయితీ కార్మికులు ఘనంగా సన్మానించారు. తాజీ మాజీ సర్పంచ్ మహిపాల్‌మహిపాల్, ఉప సర్పంచ్ అశోక్ పాటిల్, వార్డు సభ్యులు యండి ముబేన్, రుబియా బీ, ప్రేమలమ్మ, సమదానా, వర్ధన, సంగమేశ్, తుకారం, సిహెచ్ అశోక్‌లను పంచాయతీ కార్మికులు శాలువా, పూలమాలలతో సత్కరించి వీడ్కోలు పలికారు.

## ప్రత్యేక అధికారిని సన్మానించిన మాజీ చైర్మన్



ప్రత్యేకాధికారి తహసీల్దార్ ఈశ్వర్‌రాణిని సన్మానిస్తున్న మాజీ చైర్మన్

**చౌటకూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** చౌటకూరు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా నియమితులైన తహసీల్దార్ ఈశ్వర్‌రాణిని మాజీ చైర్మన్ సుభాష్‌రెడ్డి శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సందీప్‌గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామాగౌడ్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి కైసర్, గ్రామ కమిటి అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి ఆగమయ్య, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు మనోజ్, నాయకులు మల్లికార్జున్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, తామా మాజీ వార్డు సభ్యులు రాజు, ఫీల్డ్‌అసిస్టెంట్ అనురాధ, సారా రాములు, మానెమ్మ పాల్గొన్నారు.

## కల్బేమల్‌లో జడ్పీటిసి నిధులతో హైమాస్ట్ లైట్లు



హైమాస్ట్ లైట్లు ప్రారంభిస్తున్న జడ్పీటిసి స్వప్న

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మండలంలోని కల్బేమల్ గ్రామంలో రూ. 3 లక్షల జిల్లా పరిషత్ నిధులతో బిసి, ఎస్సీ కాలనీల్లో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్నభాస్కర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులను విడతలవారీగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహిపాల్, బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు శంకర్, నాయకులు అరుణ్, జీవన్, శామ్యూల్, సుందర్, వినయ్, తుకారాం, ఆకాష్, రూబెన్ పాల్గొన్నారు.

## మల్లికార్జున్ నగర్ కాలనీలో బస్తీ దర్శన్

### -పాల్గొన్న కార్పొరేటర్, అధికారులు

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున్‌నగర్ కాలనీలో శుక్రవారం బస్తీదర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో పార్కు సుందరీకరణ పనులు పరిశీలించారు. పార్కులో ఇంజనీరింగ్ పనులు పూర్తి అయినట్లు కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు. హార్టికల్చర్, ఎలక్ట్రికల్ లైటింగ్, గ్రీనరీ, ఓపెన్ జిమ్, ప్లే ఆపరేటర్ల కొరకు ప్రతిపాదనలు పాంపాలని ఇంజనీరింగ్ డీఈ నరేందర్, ఏఈ ప్రభులకు సూచించినట్లు పేర్కొన్నారు. కాలనీలో కరెంటు సమస్యల పరిష్కారానికి విద్యుత్ ఏఈ తులసీరామ్, ఏఈ ప్రశాంత్‌లకు సూచించామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాఘురాంరెడ్డి, విఠల్, లక్ష్మరెడ్డి, అరుణ్ సింగ్, సత్యనారాయణ, శాంతారా, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బాగయ్య, యాదయ్య, అంజిరెడ్డి, రఘుపతి, మల్లేశ్వర రావు, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించండి

### -ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెలే, కార్పొరేటర్

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్‌లోని ఎంఐజికాలనీలో సిసిరోడ్డు నిర్మాణానికి రూ. 1.75 కోట్ల మంజూరైనందున టెండర్ నిర్వహించి పనులు ప్రారంభించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ, కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. శక్రవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు మాట్లాడుతూ భూగర్బ డ్రైనేజీ పైప్‌లైన్ వేసిన ప్రాంతంలో రూ. కోటి, కల్వర్టు మరమ్మతులకు 25 లక్షలతో ప్రతిపాదనలు పెట్టాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఈఈ శ్రీనివాస్, డిఈ రమేష్, ఏఈ రమేష్, ఇంజినీరింగ్ అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## పంచాయతీల ప్రత్యేక అధికారులు వీరే

**కంది, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మండలంలోని పంచాయితీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం వారు బాధ్యతలు స్వీకరించారు. బ్యాతోల్, తునికిరా తండా పంచాయతీలకు అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీధర్‌రెడ్డి, వడ్డన్‌గూడ తండా, తోపుగొండ పంచాయతీలకు అసిస్టెంట్ ఎగ్జక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఎం అల్లూర్, ఉత్తరపల్లిలకు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ఎ.వందన, చిమ్మాపల్లి, కంది పంచాయతీలకు సంధ్యారాణి, ఎర్దనూర్ తండా, ఎర్దనూర్‌లకు బి శైలజ, ఇంద్రరన్, ఎద్దుమైలారం, జుల్‌చర్ పంచాయతీలకు సిహెచ్ మహేందర్, బేగంపేల్, చిద్రుప్ప, ఆరుట్ల పంచాయతీలకు విశ్వప్రసాద్, మామిడిపల్లి, చిర్యాల్, కవలంపేట్ పంచాయితీలకు ఎస్ మల్లయ్య, చెర్లగూడెం కాశీపూర్, కల్‌వేముల పంచాయితీలకు ఆర్ విజయలక్ష్మిలను ప్రత్యేక అధికారులుగా నియమించారు.

# జిల్లాలో 80 వేల ఎకరాల్లో వరి సాగు

### 42 వేల ఎకరాలకు పెరిగిన జొన్న పంట
### జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు

**జోగిపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఈ సీజన్‌లో వరి పంట గతంకంటే కొంత తగ్గనుందని జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు అన్నారు. శుక్రవారం ఆయన మండలంలో చింత కుంట గ్రామంలో వరి నారును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి వరి నాట్లు కొంత ఆలస్యమైన సందర్భంలో జిల్లాలో వరి పంట తగ్గే అవకాశం ఉందని ఆయన తెలిపారు. గతంలో ఈ సీజన్‌లో లక్షా తొమ్మిదివేల ఎకరాల వరిపంట వేయగా, ఈ సారి అది ఎనభై వేల ఎకరాలకు తగ్గే అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. వర్షాలు సరిగా లేక దుక్కి దున్నటం ఆలస్యం అవటం, నారాయణఖేడ్ ప్రాంతంలో భూగర్భ జలాలు కొంత తగ్గటంతో ఈ పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. అదే సమయంలో జొన్నపంటను ఎక్కువగా వేస్తున్నారని, గతంలో 29వేల ఎకరాల్లో జొన్న సాగుచేయగా, ఈసారి అది 42వేల ఎకరాలకు పెరిగినట్లు ఆయన తెలిపారు. 17వేల ఎకరాల్లో శెనగ, 4600 ఎకరాల్లో మొక్కజొన్న పంటను వేసారని, జిల్లాలో అన్ని పంటలు కలిసి లక్షా ఎనభైవేల ఎకరాల వరకు ఈ



చింతకుంటలో వరిపంటను పరశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు

సీజన్‌లో సాగవనున్నాయన్నారు. ఇకపోతే వరికి ప్రస్తుతం కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, దాని నివారణకు వ్యవసాయాధికారుల సూచనల ప్రకారం రైతులు మందులు పిచికారి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎలాంటి ఎరువల కొరత లేదని, రైతులకు అన్నిరకాలుగా ఆదుకునేందుకు వ్యవసాయ అధికారులు ఎల్లపుడు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.

**జిల్లాలో ఇప్పటివరకు 164.34కోట్లు రైతుబంధు జమ**

జిల్లాలో ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో రూ. 164.34 కోట్లు జమ చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు తెలిపారు. జిల్లాలో మొత్తం 3,62,143రైతులకు 375.21కోట్లు రైతు బంధుకు అవసరంకాగా, ఇప్పటివరకు 2,82,575 మందికి రైతుబంధు పెట్టుబడిసాయం అందిందని పేర్కొన్నారు. ఇంకా 79,568 మంది రైతులకు రూ. 210.87కోట్లు జమచేయాల్సి ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంబడి ఏవో విజయరత్న, ఏఇవోలు అనిత, రైతులు నర్సింలు సితారాల మల్లేశం తదితరులు ఉన్నారు.

## ఝరాసంగంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ఝరాసంగం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** జహీరాబాద్ మాజీ ఎంపి, టిపిసిసి ఉపాధ్యక్షులు సురేశ్‌కుమార్ శెట్కార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఝరాసంగంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్‌రావు ప్రారంభించారు. శిబిరంలో 500 మందికి డాక్టర్లు వైద్య పరీక్షించి అవసరమైనవారికి ఉచితంగా మందులను పంపిణి చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావు పాటిల్, రామలింగారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు దేవదాసు, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు రుద్రప్పపాటిల్, యువజన కాంగ్రెస్ విభాగం రాష్ట్ర కార్యదర్శి రాకేష్ శెట్కార్, జిల్లా అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్, డాక్టర్ గిరిజాశెట్కార్, నాయకులు నరేష్ గౌడ్, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, సంగన్న, శంకరయ్యస్వామి, మల్లయ్యస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజ్‌కుమార్, మహేందర్, పెంటయ్య, లియాఖత్‌అలీ, రాజేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మల్లారెడ్డి శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందగా విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మల్లారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ మల్లారెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, కుటుంబసభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.రవీందర్‌రెడ్డి, తీగుల్ ఎంపిటిసి మంజుల మహేందర్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రావణ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కరుణాకర్, వెంకట్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నర్సింహారెడ్డి, ఎల్లారెడ్డి, రంగారెడ్డి, మనోజ్, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## ఎస్ఐగా నరేష్ బాధ్యతల స్వీకరణ

**పాపన్నపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** పాపన్నపేట ఎస్ఐగా నరేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి ఎస్ఐగా పని చేసిన నరేష్‌ను పాపన్నపేట పోలీసుఠాణాకు ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో శుక్రవారం ఠాణాకు చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఎస్ఐగా సేవలు అందించిన మహిపాల్‌రెడ్డిని శివంపేటకు బదిలీ అయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్ఐ నరేష్ పేర్కొన్నారు.

## ప్రత్యేక అధికారులుగా బాధ్యతల స్వీకరణ

**జహీరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** పంచాయతీల్లో ప్రత్యేక అధికారులుగా అధికారులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రామ పంచాయితీల పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ఆయా పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. జహీరాబాద్ మండలంతో పాటు మొగుడంపల్లి, కోహీర్ మండలాల్లోని పంచాయితీలకు ప్రత్యేక అధికారులను అధికారులు నియమించారు. మొగుడంపల్లి మండలంలోని గొటిగార్‌పల్లి, కామ్‌జమాన్‌పూర్ పంచాయితీల ప్రత్యేక అధికారిగా ఎంపిడిఓ మహేష్ బాధ్యతలు స్వీకరించారు.

## చిన్నశంకరంపేట మండలంలో...

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** సర్పంచుల పదవికాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. శుక్రవారం ఎంపీడీవో ప్రవీణ్, చిన్నశంకరంపేట ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ మాజీ సర్పంచి రాజిరెడ్డి ఎంపీడీవోను సన్మానించారు. మిర్జాపల్లి, శాలిపేటతండాలకు తహసీల్దార్ మన్నన్, చెన్నాయిపల్లి, సూరారం ఎంపీవో గిరిధర్‌రెడ్డి, కొర్విపల్లి, మడూర్, ఖాజాపూర్‌కు పశువైద్యాధికారి గీతామాలిక, గజగట్లపల్లి, గవ్వలపల్లిలకు వ్యవసాయాధికారి లక్ష్మీప్రవీణ్, వెంకట్‌రావుపల్లి, సంగాయపల్లిలకు డిప్యూటీ తహసీల్దార్ మహేందర్‌లను నియమించగా వీరు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలను చేపట్టారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** మహిళలలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాబార్డ్ జిల్లా కో–ఆర్డినేటర్ గోపినాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నాదు మండల పరిధి సూరారం గ్రామంలో నాబార్డ్‌వారి ఆధ్వర్యంలో కుట్టు,అల్లికల కార్యక్రమాన్ని ఏపీఎం లక్ష్మీనారాయణతో కలిసి వారు ప్రారంభించారు. 19 సంవత్సరాలు నిండిన మహిళలకు 30 రోజుల పాటు వారి ఉచిత పరికరాలను అందించి శిక్షణా తరగతులను నిర్వహిస్తామని, బోజన వసతిని కూడ కల్పించనున్నట్లు వారు పేర్కొన్నారు. నాబార్డు ద్వారా మహిళల అభ్యున్నతే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను చేపట్టినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి నీరజ, డీసీసీబి మేనేజర్ ప్రవీణా, సీసీ నాగరాజు, శ్వేతలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** మండల పరిధి రుద్రారంలోని పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం మాజీ సర్పంచి లక్ష్మణ్ ఘనంగా సన్మానించారు. తన హాయంలో పారిశుద్ధ్య కార్మికుల ఎనలేని సేవలు చేశారని, గ్రామాలు స్వచ్ఛతగా ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారంటే వారికి కారణం పారిశుద్ధ్య కార్మికులేనని వారిని అభినందించి శాలువా కప్పి సన్మానించారు.

## గడిపెద్దాపూర్ పాలక వర్గానికి సన్మానం

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** 5 సంవత్సరాలు గ్రామాభివృద్దే లక్ష్యంగా సేవలు అందించిన గడిపెద్దాపూర్ పంచాయతీ పాలక వర్గాన్ని శుక్రవారం ఎంపిటిసి సభ్యులు విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిటిసి విఠల్‌రెడ్డి తాజా మాజీ సర్పంచ్ అమ్మాయమ్మ, ఉపసర్పంచ్ కిష్టయ్య, వార్డుసభ్యులు మల్లేశం, కుమ్మరి మంజుల, వి చిలుకమ్మ, సాయికిరణ్, బట్టు మంజుల, ఆకుల లచ్చమ్మ, ఉన్నిసా బేగం, బి అశోక్, హన్సి బాయ్, భాగ్యలను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ప్రజల, అధికారుల సహకారంతో గ్రామానికి మంజూరైన నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు సర్పంచ్, ఉపసర్పంచ్‌లు పేర్కొన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాములు, కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.



గడిపెద్దాపూర్ పాలక వర్గాన్ని సన్మానిస్తున్న ఎంపిటిసి విఠల్‌రెడ్డి



రాయవరంలో కూలీలతో కలిసి కేక్ కట్‌చేస్తున్న ఏపిడి కౌసల్యాదేవి

## ఉపాధిహామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):** ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపడుతున్న పనులను గ్రామాల్లోని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట జిల్లా ఏపిడి కౌసల్యాదేవి అన్నారు. శుక్రవారం ఉపాధిహామీ పథకం దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని రాయవరం గ్రామంలో ఆమె కూలీలతో కలిసి కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పేదలకు పనికల్పించేందుకు ఎన్ఆర్ఈజిఎస్ పథకం ప్రవేశపట్టారని, ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరంలో ఉపాధిహామీ కూలీ 100 రోజులు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ ఎంపిఒ శ్రీనివాసవర్మ, ఏపిఒ లక్ష్మి, టీఏలు రాజు, కరుణాకర్‌రెడ్డి, నరేష్, తిరుపతిరెడ్డి, నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు యాదగిరి, గౌస్, కూలీలు పాల్గొన్నారు.

## నస్తీపూర్‌లో ఉపాధి హామీ పథకం వార్షికోత్సవం



వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న అధికారులు,కూలీలు

**హత్నూర ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకం ప్రారంభించి శుక్రవారం నాటికి, 17సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హత్నూర మండలం నస్తీపూర్ గ్రామంలో వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. గ్రామంలో చేపట్టిన ఉపాదిహామీ పథకం ద్వారా జరుగుతున్న పనుల చేపట్టిన చోటనే ఇసి ప్రమోద్‌కుమార్, టిఎ ప్రసాద్, పంచాయతీ కార్యాదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు, విఓఏ ప్రవీణ్,ఉపాధి హామీపథకం కూలీల సమక్షంలో కేక్ కట్‌చేసి వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు.2006వ సంవత్సరం ఫిబ్రవరి 2న, ఉపాదిహామీ పథకంను ప్రారంభించారని వారు అన్నారు.

## ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై విద్యార్థులకు అవగాహన

**జోగిపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** ఈ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టిఎస్‌కెసి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా టాస్క్ ట్రైనర్ కరుణాకర్‌రెడ్డి ఈ వేస్ట్ మేనేజ్‌మెంట్ గురించి సవివరంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈవేస్ట్ వల్ల వచ్చే అనర్థాలు, వాటిని తిరిగి ఎలా ఉపయోగించగలుగుతామనే విషయాలపై విద్యార్థులకు తెలియచేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజానికి ఉపయోగపడే అంశాలపైనా దృష్టిపెట్టాలని సూచించారు. ఇందులో వైస్ ప్రిన్సిపల్ పి.అడవిరాజు, టిఎస్‌కెసి కోఆర్డినేటర్ అనసూర్య, మెంటార్ బి.దేవి, అకడమిక్ కోఆర్డినేటర్ ఏ.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గ ప్రాజెక్టులో మునిగి యువకుడి మృతి

**పాపన్నపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మనదుర్గా ప్రాజెక్టులో స్నానం చేసేందుకు వెళ్లి ప్రమాదవశాస్తు ఓ యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. ఎస్ఐ కథనం ప్రకారం...మెదక్ మండలం రాజ్‌పల్లి గ్రామానికి చెందిన పల్లె శ్రీకాంత్(20) కూలీ పనులు చేసుకుంటూ జీవనం చేస్తున్నాడన్నారు. గురువారం మధ్యాహ్నం అదే గ్రామానికి చెందిన హరీష్‌తో కలిసి వనదుర్గా భవాని మాతను దర్శించుకునేందుకు ఏడుపాయలకు చేరుకుని ప్రాజెక్టులో పుణ్యస్నానాలు ఆచరించేందుకు వెళ్లి ప్రాజెక్టులోకి దిగగా ప్రమాదావశాస్తు ప్రాజెక్టులో మునిగిపోయాడన్నారు. స్థానికుల సహాయంతో శ్రీకాంత్‌ను ప్రాజెక్టులో వెతికినా ప్రయోజనం లేకపోయిందన్నారు. శుక్రవారం ఉదయం గజఈతగాళ్లతో మరోమారు శ్రీకాంత్ కోసం గాలించగా మధ్యాహ్నం శ్రీకాంత్ శవం లభ్యమయిందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించి మృతుడి తండ్రి పోశెట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి, మృతి...

### మరో ఇద్దరికి గాయాలు

**జోగిపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన జోగిపేటలో శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. జోగిపేటలోని భారత్ పెట్రోల్‌బంకు నుంచి బొలెరో వాహనాన్ని మలుపుకొని వస్తుండగా ఎదురుగా ద్విచక్ర వాహనంపై వేగంగా వస్తూ, అదుపుతప్పి బొలెరో వాహనాన్ని ఢీకొట్టారు. దీంతో బైకుపై ఉన్న సావిడి మధు(45) అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన జరిగిన సమయంలో బొలెరో వాహనం డ్రైవరును స్థానికులు చితకబాదగా, పోలీసులు అక్కడికి చేరుకుని గాయాలపాలైన వారిని ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** రోడ్డుప్రమాదంలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణ తెలిపారు. జనవరి 27వ తేదీన కొర్విపల్లితండాకు చెందిన చందర్ భార్య నేనావత్ శాంతి(45)లు ద్విచక్రవాహనంపై మెదక్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని టీ మాందాపూర్ పంచాయతీ పరిధి రాంజీ తండా వద్ద చిన్నశంకరంపేటకు చెందిన ప్రభాకర్ తన ద్విచక్రవాహనంతో బలంగా డీ కొట్టగా ఈ ప్రమాదంలో ప్రభాకర్, నేనావత్ శాంతిలకు తీవ్ర గాయాలయ్యాయి. నేనావత్ శాంతి భాగ్యనరగంలోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. గుంజోటి, మామిడ్గి, న్యామతాబాద్ గ్రామాలకు, పంచాయతీరాజ్ ఏఈ బి.క్రిష్ణ డప్పూర్, మల్గి, మరియంపూర్, రత్నాపూర్, డిప్యూటీ రేంజ్ అధికారి బాలక్రిష్ణంరాజుకు కాకిజనవాడ, ముర్తుజాపూర్, అమీరాబాద్ పంచాయతీలు, తహసీల్దార్ జె.భానుకిరణ్‌కు మిర్జాపూర్(ఎన్), ముంగి, టేకూర్, డిఎల్‌పిఓ యం రాఘవరావ్‌కు రుక్మాపూర్, రాంతీర్థం, సబ్ ఇంజనీర్ మహేశ్‌కు చినిగేపల్లి, హుమ్నాపూర్, అత్నూర్, అసిస్టెంట్ ఇంజనీర్ యండి సాబేర్ హుస్సేన్‌కు చీకుర్తి, హుసేన్‌నగర్, రాఘవాపూర్, వ్యవసాయ అధికారిణి ఎన్‌లావణ్యకు చాల్కి, డిప్యూటీ తహసీల్దార్ పి రాజిరెడ్డికి గంగ్వార్, ఖలీల్‌పూర్, రేజింతల్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పి జనార్దన్‌రావుకు ఇబ్రహింపూర్, మండల విద్యాధికారి ఆర్ మారుతికి కల్బేమల్, బసంత్ పూర్, రాజోలా, లేబర్ డిప్యూటీ కమీషనర్ రవీందర్‌రెడ్డికి హద్నూర్, న్యాల్ కల్, డిఏఓ ఎస్ సదానందమ్‌కు మిర్జాపూర్(బి), మెటల్‌కుంట, ఎంపిడిఓ సిరిపురం వెంకట్‌రెడ్డికి గణేశ్‌పూర్, హుసెల్లి, శంశల్లాపూర్, వడ్డి గ్రామ పంచాయితీ బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఉత్తర్వులు జారీ చేశారు.

**మనూర్ మండలంలో...**

**మనూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు ఆయా గ్రామ పంచాయతీలలో బాధ్యతలు స్వీకరించారు. అతిమ్యాల్, దోసపల్లి, తుమ్నూర్ గ్రామ పంచాయతీలకు డిప్యూటీ తహసీల్దార్ మోగిని, తోర్నాల్, ముక్తంపూర్, కమలాపూర్ పంచాయతీలకు జె.ప్రభు, రాయిపల్లి, ఎల్గోయి, ఎన్జి హుక్రాణా పంచాయతీలకు ఏంఏఓ శ్రీనివాస్‌రెడ్డి, మనూర్, డప్పూర్‌లకు హార్టికల్చర్ అధికారి కస్తూరి వెంకటేశ్వర్లు, బోరంచ, బెల్లాపూర్, దుదిగొండ, రాణాపూర్‌లకు యండి అమిదుహుస్సేన్, ధన్వార్, మైకోడ్, బాదల్‌గావ్, పుల్‌కుర్తిలకు ఎంపిడిఓ శార్జిలోద్దిన్, శెల్గెర, తిమ్మాపూర్, ఉసిరికెపల్లిలకు తహసీల్దార్ మల్లేశ్‌కుమార్‌లను ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించింది.

## న్యాల్‌కల్‌లో బిజెపి ఛలో అభియాన్



చలో అభియాన్‌లో పాల్గొన్న బిజెపి నాయకులు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీసాయిబాబ ఆలయంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ చలో అభియాన్ వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, పవన్ మహారాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు ఏక్‌నాథ్‌పాటిల్‌లు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు పార్లమెంట్ మెట్లు ఎక్కేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఈదుపల్లి ఈరణ్ణ, పార్టీ నాయకులు శోభారాణి, ఉప్పరి మల్లేష్, సంతోష్ పాటిల్, ఓనంరెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్ జడ్పీహెచ్ఎస్‌లో మాక్ పోలింగ్

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. పాఠశాలలో 9వ తరగతి(ఎ సెక్షన్) విద్యార్థులు ఎన్నికల అధికారులుగా, రాజకీయ పార్టీ అభ్యర్థులుగా, ఏజంట్లుగా బాధ్యతలు స్వీకరించి ఎన్నికలను నిర్వహించారు. మాక్‌పోలింగ్‌లో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా విద్యార్థులు అంబిక, రాథోడ్ సోను ఆకాష్,నందిని, ప్రవీణ్, బాబుషా, అభ్యర్థులుగా సంజన, సాయికిరణ్, సమీర్, ఎన్నికల ఏజంట్లుగా సంతోష్, అనిత, భాగ్యలక్ష్మిలు బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ మారుతి రాథోడ్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పోలంపల్లిలో ఉపాధి హామీ దినోత్సవం



ఉపాధి హామి దినోత్సవాన్ని జరుపుకుంటున్న అధికారులు, కూలీలు

**చౌటకూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మండలంలోని పోచంపల్లిలో శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామి దినోత్సవాన్ని అధికారులు, ఉపాధి హామి కూలీలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 2వ తారీఖున ఉపాధి హామి దినత్సవాన్ని జరుపుకుంటున్నామని ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్ అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి హామి కూలీలకు స్వీట్లు, పండ్లను పంపణి చేశారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ గంగయ్య, సుకన్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## 5న పండరిపూర్‌కు పాదయాత్ర

**సిర్గాపూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఈ నెల 5వ తేదీన మాఘ అమావాస్యను పురస్కరించుకుని నారాయణఖేడ్‌లోని శ్రీ రామ్‌మందిరం నుంచి ఉదయం 10 గంటలకు పాదయాత్రను ప్రారంభించనున్నట్లు మండలంలోని అంతర్గాంలోని అంతర్గాం గజేంద్ర ఆశ్రమ పీఠాధిపతి కరణ్‌భారతి మహారాజ్ భక్త మండలి బాధ్యులు తెలిపారు.ఈ నెల 8న కర్నాటకలోని శ్రీకరణ్ మహారాజ్ స్వగ్రామం ఎకరంబ మీదుగా పాదయాత్ర పండరిపూర్‌కు చేరుకుంటుందన్నారు. పాదయాత్ర నిర్వహించే భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రికి భోజనం 42 గ్రామాల దాతల సహకారంతో అందించడం జరుగుతుందన్నారు.పాదయాత్రలో వార్కారి సాంప్రదాయంలో భజన హరి కర్తనలు, ప్రవచనాలతో పంరడీపూర్‌కు చేరుకుంటుందన్నారు.

## సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

**సిర్గాపూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్య గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు హరిలాల్ రాథోడ్ కోరారు. ఒకే భాష, సాంప్రదాయం గిరిజన బంజారా జాతి అని, గిరిజనుల ఆరాధ్యగ గురువుగా గిరిజనులు భావిస్తున్నామని, ఆ మహనీయుడి జయంతిని ప్రతి ఒక్కర గిరిజనుడు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం సెలవు ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు.

## బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

**సంగారెడ్డి మున్సిపాలిటి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన మాజీ శాసన సభ్యులు కొండేటి శ్రీధర్‌ను పార్టీ రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ మర్యాదపూర్వకంగా కలుసుకుని సన్మానించారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కొండేటి శ్రీధర్‌కు పూలబొకేను అందించి శాలువాతో జగన్ సత్కరించారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల యశ్వంత్, మెదక్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.



కొండేటి శ్రీధర్‌ను సన్మానిస్తున్న నాయకులు కొండాపురం జగన్